సంపుటి :02 సంచిక :71 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

మంగళవారం 29, ఏప్రిల్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 27

గరిష్ఠం : 38

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి



- ఆదివాసీల హక్కులను కాలరాయొద్దు
- ఆ జాతి బిడ్డగా వారికి అండగా నిలుస్తా..
- శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలి
- మంత్రి సీతక్క హాట్ కామెంట్స్

04

## అంగట్లో ఇందిరమ్మ ఇండ్లు..?

- లిస్ట్‌ల పేరుతో అమాయక ప్రజలకు టోకరా
- మేం చెప్పిందే వేదమంటూ కొందరి లీడర్ల ప్రగల్భాలు
- వివాదమవుతున్న ఇందిరమ్మ కమిటీ సభ్యుల తీరు
- నిరాశ నిస్పృహలో అసలైన లబ్ధిదారులు
- శ్రీధర్ బాబు పైనే అసలైన లబ్ధిదారుల ఆశలు

03

# సెటిల్ చేస్కో..

## ప్రైవేట్ వ్యక్తులతో ఇన్‌స్పెక్టర్ వసూళ్ల దందా !



- ఫిర్యాదుదారులతో బేరసారాలు
- ఇటీవల ఓ భూ వివాదంలో బాధితుల కంప్లైంట్
- రూ.5 లక్షలకు సెటిల్ చేసుకోవాలని అధికారి సలహా..
- ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై అనుమానాలు
- కబ్జాదారులకు అండగా నిలుస్తున్నాడని ఆరోపణలు
- వరుస వివాదాల్లో ఆ ఎస్‌హెచ్‌వో

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఓ ఇన్‌స్పెక్టర్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులతో వసూళ్ల దందాకు తెరలేపినట్లు విమర్శలున్నాయి. భూతగాదాల్లో తలదూరుస్తూ హైవేకి ఆనుకొని ఉన్న పోలీస్ స్టేషన్‌ను సెటిల్‌మెంట్లకు అడ్డాగా మార్చినట్లు తెలుస్తోంది. తాజాగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో భూమి వివాదంపై బాధితులు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. అంతేగాక మధ్యవర్తి ద్వారా రూ. 5 లక్షలు ఇచ్చి సెటిల్ చేసుకోవాలని సదరు ఆఫీసర్ సెలవిచ్చినట్లు సమాచారం. గతంలోనూ ఆ అధికారిపై ఇలాంటి ఆరోపణలు రావడం గమనార్హం.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02



## బదిలీల టెన్షన్!

- కేటీపీపీలోని 30 మంది పీఏలు, జేపీఏలు బదిలీ
- యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బదిలీ చేస్తూ ఈనెల 11న ఉత్తర్వులు
- ట్రాన్స్‌ఫర్‌పై వెళ్లేందుకు పలువురు పీఏలు, జేపీఏల నిరాసక్తత
- ఇక్కడే విధుల్లో కొనసాగేందుకు ఆసక్తి
- చర్చనీయమైన బదిలీల అంశం

04

భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు (కేటీపీపీ) నుంచి యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బదిలీ అయిన ప్లాంట్ అటెండెంట్ (పీఏ)లు, జూనియర్ ప్లాంట్ అటెండెంట్ (జేపీఏ)లు ఇక్కడే కొనసాగుతూ ఉండటం స్థానికంగా చర్చనీయమైంది. బదిలీ ఉత్తర్వులు వెలువడి 20 రోజులు కావస్తున్న 30 మంది పిఏలు జేపీలు రిలీవ్ కాకపోవడం చర్చకు దారి తీసింది. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థ (జెన్ కో) యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ కేంద్రం నిర్వహణ కోసం జెన్ కో సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గల తమ విద్యుత్ కేంద్రాల నుంచి ఇంజనీర్లు, ఇతర సిబ్బందిని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బదిలీ చేస్తుంది. ఇందులో భాగంగా చెల్పూర్ వద్ద పనిచేస్తున్న జెన్ కోకు చెందిన కేటీపీపీ లోని 30 మంది పీఏలు, జేపీఏలను యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బదిలీ చేస్తూ ఈనెల 11న ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ 30 మందిలో పీఏలు 20, జేపీఏలు 10 మంది ఉన్నారు. - అక్షరదర్బార్, వరంగల్



## రైతు నేస్తం భూ భారతి..

- కొత్త చట్టం రైతులకు శ్రీరామరక్ష
- దేశంలోని 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వరంగల్‌లో అవగాహన సదస్సు

05

## రేపు టెన్త్ రిజల్ట్స్

- మధ్యాహ్నం 1 గంటకు విడుదల
- ఈసారి మార్కులతోపాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్
- ఆసక్తిగా ఎదురుచూస్తున్న 5 లక్షల మంది విద్యార్థులు

05

# ఆయా నగలు చోరీ చేసిన అంగన్ వాడీ టీచర్

- ఏం తెలియనట్టు పరాయి వారిపై నిందారోపణలు
- రూ.10వేలు ఇస్తే తెప్పిస్తానంటూ ఫోన్
- పెద్ద మనుషుల్లోకి పిలిచి చివాట్లు పెట్టించిన బాధితురాలు
- మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారిన ఘటన

అక్షర దర్బార్,కేసముద్రం : నిరుపేద ఆయా వద్ద నగలు అపహరించిన ఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన అంగన్వాడీ కేంద్రంలో ఇద్దరు మహిళలు టీచర్, ఆయాగ పనిచేస్తున్నారు. ఈ క్రమంలో అంగన్ వాడీ కేంద్రంలో విధుల్లో భాగంగా పిల్లలను చూస్తున్న ఆయా తన బంగారు గొలుసును గోడపై పెట్టి వెళ్లింది. తిరిగి వచ్చి చూసేలోపు అపహరణకు గురైంది. దీంతో ఆందోళనకు గురైన బాధితురాలు అంగన్వాడీ టీచర్ కు ఫిర్యాదు చేయగా, ఆమె కేంద్రానికి వచ్చే బాలింతలు, గర్భిణులపై నిందారోపణలు చేసింది. దీంతో సదరు మహిళలు అంగన్ వాడీ టీచర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదలా ఉండగా మరిసటి రోజు బాధితురాలికి ఫోన్ చేసిన అంగన్వాడీ టీచర్.. నీ గొలుసు మనవాళ్ల దగ్గరే ఉంది.. కానీ రూ.10వేలు ఖర్చు అవుతుందని చెప్పి ఆమె వద్ద నుంచి రూ.పదివేలు కాజేసింది. దీంతో అనుమానం వ్యక్తం చేసిన ఆయా.. పెద్దమనుషుల్లోకి పిలిపించి చివాట్లు పెట్టించింది. మొత్తానికి మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్ నిర్వాకం చర్చనీయాంశంగా మారింది.

# పక్కా ప్లాన్ ప్రకారమే ఉగ్రదాడి

అక్షర దర్బార్, హైదరాబాద్: పహెల్గాంలోని బైసరన్ లోయలో పక్కా ప్లాన్ ప్రకారమే ముష్కరులు దాడికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలతో బయటపడిన ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను దర్యాప్తు సంస్థలు తీసుకుంటున్నాయి. దీంతో ముష్కరులు మారణ హోమం ఎలా చేశారనే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రవేశం, ఎగ్జిట్ మార్గాల్లో ఉగ్రవాదులు ఉన్నారని, ఇద్దరు ఉగ్రవాదులు ఎంట్రీ గేటు నుంచి లోపలికి ప్రవేశించగా.. ఒక వ్యక్తి ఎగ్జిట్ గేటు వద్ద కాపలా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ దాడిలో ఫస్టు ఎగ్జిట్ గేటు వద్దే ముష్కరులు కాల్పులు ప్రారంభిచారని, తుపాకుల శబ్దాలతో సందర్శకులు ప్రాణభయంతో ఎంట్రీ గేటు వైపు పారిపోయారు. అక్కడే మాటు వేసి ఉన్న మరో ఉగ్రవాదులు వారిపై కాల్పులు జరిపారు. మరో ఉగ్రవాది సమీపంలోని అడవిలో దాక్కొని ఉండొచ్చని అనుమానిస్తున్నారు. వీరిలో ఇద్దరు ముష్కరులు సైనిక దుస్తులు ధరించగా.. ఒక వ్యక్తి కశ్మీరీ డ్రెస్ లో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.





## రేగులగూడెంలో

# రోడ్డెక్కిన రైతులు

- ధాన్యం కొనుగోలు చేయాలంటూ బైటాయింపు
- సుమారు గంట పాటు ట్రాఫిక్ కు అంతరాయం

అక్షర దర్బార్,కాటారం : జయశంకర్ భూపాలపల్లి కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ రైతులు రోడ్డెక్కారు. రబీ సీజన్లో ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నారంటూ ఆవేదనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో రేగులగూడెం ప్రధాన రహదారిపై సుమారు 50 మంది రైతులు బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. పంట పొలాల నుండి ధాన్యాన్ని తీసి నెల రోజులు గడుస్తున్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని రైతులు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,మిల్లర్లు కుమ్మక్కై కటింగ్స్ పేరుతో రైతులను దగా చేస్తున్నారని కటింగ్స్ లాంటి చర్యలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాంతంలో అకాల వర్షం పొంచి ఉన్నదని వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని వేడుకున్నారు.రేగులగూడెం ప్రధాన రహదారిపై సుమారు గంట పాటు రైతులు ధర్నాకు దిగడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రైతుల ధర్నా కార్యక్రమాన్ని విరమింపచేశారు.

### నిర్లక్ష్యానికి కేరాఫ్ కాటారం పీఏసీఎస్

రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ధృఢ నిశ్చయంతో ఉన్న విషయం తెలిసిందే. అయితే అందుకు భిన్నంగా కాటారం మండలంలోని పీఏసీఎస్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడంలో ఆంతర్యమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. అకాల వర్షం పొంచి ఉన్న నేపథ్యంలో కావాలనే ఆలస్యం చేస్తున్నారని ఒకవేళ అకాల వర్షానికి మా ధాన్యం తడిసి ముద్దయినట్లయితే పీఏసీఎస్ అధికారులే బాధ్యత తీసుకోవాలని ఆయా గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు పక్క మండలమైన మహదేవపూర్లో కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభమవ్వగా కాటారం మండలంలో మాత్రం నత్తనడకన కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. కాగా పీఏసీఎస్ లో అంతా నేనే అని చెప్పుకునే ఓ అధికారి నిర్లక్ష్యం కారణంగానే రైతులకు ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయంటూ రైతులు చర్చించుకుంటున్నారు.





# సెటిల్ చేస్కో..

- ప్రైవేట్ వ్యక్తులతో ఇన్‌స్పెక్టర్ వసూళ్ల దందా!
- ఫిర్యాదుదారులతో బేరసారాలు
- ఇటీవల ఓ భూవివాదంలో బాధితుల ఫిర్యాదు
- రూ.5 లక్షలకు సెటిల్ చేసుకోవాలని అధికారి సలహా..
- ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై అనుమానాలు
- కబ్జాదారులకు అండగా నిలుస్తున్నాడని ఆరోపణలు
- వరుస వివాదాల్లో ఆ ఎస్‌హెచ్‌వో

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఓ ఇన్‌స్పెక్టర్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులతో వసూళ్ల దందాకు తెరలేపినట్లు విమర్శలున్నాయి. భూతగాదాల్లో తలదూరుస్తూ హైవేకి ఆనుకొని ఉన్న పోలీస్ స్టేషన్‌ను సెటిల్‌మెంట్లకు అడ్డాగా మార్చినట్లు తెలుస్తోంది. తాజాగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో భూమి వివాదంపై బాధితులు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. అంతేగాక మధ్యవర్తి ద్వారా రూ. 5 లక్షలు ఇచ్చి సెటిల్ చేసుకోవాలని సదరు ఆఫీసర్ సెలవిచ్చినట్లు సమాచారం. గతంలోనూ ఆ అధికారిపై ఇలాంటి ఆరోపణలు రావడం గమనార్హం.

### - ప్రభుత్వాన్ని మోసం చేసేలా..

విషయం తెలిసి కంగారుపడిన బాధితుడు ఇందేటని ప్రశ్నించగా.. కేసు వాపస్ తీసుకుంటానని నమ్మబలికి 2023లో అతడి కొడుకు బాధితుడి నుంచి రూ.1.50 లక్షల చెక్కు ద్వారా తీసుకున్నట్లు సమాచారం. తప్పుడు పత్రాలతో అటు ప్రభుత్వాన్ని, ఇటు భూమి కొన్న తనను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని బాధితుడు ఆరోపిస్తున్నారు. దీంతో తనకు జరిగిన అన్యాయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా సదరు ఎస్‌హెచ్‌వో ఫిర్యాదు స్వీకరించకపోవడంతో ఈనెల 22న పోస్టు ద్వారా కంప్లైంట్ పంపినట్లు సమాచారం. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా తాత్సారం చేస్తుండగా ఇందేంటని ప్రశ్నించిన బాధితుడిని ప్రైవేట్ వ్యక్తి ద్వారా సెటిల్‌మెంట్ చేసుకోవాలని సదరు ఆఫీసర్ సలహా ఇచ్చినట్లు సమాచారం. అంతేగాక మధ్యవర్తికి కొంత, భూమి అమ్మిన వ్యక్తికి కొంత చొప్పున చెల్లించాల్సి ఉంటుందని ఆదేశించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులను కలిసేందుకు వారు సిద్ధమవుతున్నారు.

### - తప్పుడు పత్రాలతో..

హైవేకు ఆనుకొని ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో 2017లో ఓవ్యక్తి నుంచి 3 ఎకరాల భూమిని బాధితుడు కొనుగోలు చేశాడు. రూ.35 లక్షలు చెల్లించి అగ్రిమెంట్ చేసుకున్నాడు. 2020లో భూమి కొన్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యం పాలయ్యాడు. మూడేండ్లు దవాఖానల చుట్టూ తిరిగాడు. దీన్నే అదునుగా భావించిన భూ మి అమ్మిన వ్యక్తి మోసానికి తెరలేపాడని సమాచా రం. తాను ఎవరికీ భూమిని అమ్మలేదని, ఎవరితో నూ ఒప్పందం చేసుకోలేదని హైకోర్టుకు తప్పుడు ప త్రాలు సమర్పించాడు. అంతేగాక.. దీంతోపాటు గ తంలో కాలువ కోసం తాను కోల్పోయిన 23 గుంటల భూమి (లెటర్ నంబర్ E-540/2009తో రూ. లక్ష 6 వేల 375 పరిహారం పొందినప్పటికీ) తిరిగి క్లైం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

### - ప్రైవేట్ వ్యక్తుల ఇష్టారాజ్యం..

ఏసీబీ దాడుల నేపథ్యంలో ఠాణా అధికారి ప్రైవేట్ వ్యక్తులను రంగంలోకి దింపి వారికి స్టేషన్లో పనిచేస్తున్న నమ్మకమైన కిందిస్థాయి సిబ్బందిని అటాచ్ చేసినట్లు సమాచారం. ప్రైవేట్ వ్యక్తులు పోలీసుల కంటే ముందే స్టేషన్‌లో దర్శనమిస్తూ ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారి వివరాలు తెలుసుకుంటున్నట్లు సమాచారం. సమస్య పరిష్కరిస్తే ఇంత ఖర్చవుతుందని లెక్క చెబుతూ వారు చెప్పినంత ఇస్తే తప్పు ఒప్పులతో పనిలేకుండా కోరుకున్నది చేసి పెడతారని ప్రచారం జరుగుతోంది. ఇన్ స్పెక్టర్ కూడా ఠాణాలోని ఎస్సైలు, సిబ్బంది చెప్పే మాటల కంటే వీరిని ఎక్కువగా నమ్మి పనులు అప్పగిస్తారని సమాచారం. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టేషన్‌లోనే మకాంవేసి ఫిర్యాదులను పరిశీలించి డబ్బులు మాట్లాడుకుని ఇన్‌స్పెక్టర్‌కు లెక్క చెప్పి తిరిగి వెళ్లిపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## తొర్రూరు గోశాల అవినీతిపరులపై

# కేసు నమోదు

### ఫలించిన గుమ్మడవెల్లి శ్రీనివాస్ పోరాటం

అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరు పట్టణంలో పదహారేళ్ళ క్రితం గోవుల సంరక్షణ, పోషణ నిమిత్తం శ్రీ గోపాల గోవర్ధన గోసంరక్షణ శాల ఏర్పాటు చేశామని, గత పన్నెండు సంవత్సరాల పాటు గోశాలకు సంబంధించిన అకౌంట్స్, రశీదులు, డబ్బులు, మూలధనాన్ని గోశాల మాజీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ, మరొక మాజీ అధ్యక్షుడు పెరుమాండ్ల చక్రపాణి, మాజీ ప్రధాన కార్యదర్శి మచ్చ సోమయ్య, మాజీ కోశాధికారి మచ్చ సురేష్ అనుచరులు అవినీతికి పాల్పడి సుమారు యాభై లక్షలకు పైగా స్వాహా చేశారని దీనిపై గత మూడున్నర ఏళ్ళుగా పోరాటం చేశామని, ఆ పోరాటం ఫలించి వారిపై తొర్రూరు పోలీసు స్టేషన్ లో 318(4), 127(2), 292,r/w3(5)BNS ప్రకారం కేసు నమోదు అయిందని గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం తొర్రూరు పట్టణంలో స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొర్రూరు గోశాలలో గోవుల వ్యథ చూడలేక ఎన్నోసార్లు కార్యవర్గం దృష్టికి తీసుకెళ్లితే తనపై భౌతిక ధాడులకు దిగారని ఆరోపించారు. పన్నెండేళ్ల కింద అప్పగించిన డెబ్బై ఐదు ఆవుల సంతతిని ఎప్పటికప్పుడు అమ్ముకొని, పోలీసులు గోశాలకు అప్పగించిన 517 ఆవులను కూడా అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని మండిపడ్డారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని తెలిపారు.

# సీఎస్ ను కలిసిన ఎమ్మెల్యే దొంతి

అక్షరదర్బార్,నర్సంపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రామకృష్ణారావుని మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి సీఎస్ తో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.



# పెహల్గాం మృతులకు ఆర్యవైశ్యుల నివాళి

## మొగుళ్లపల్లిలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి : పెహల్గం ఉగ్రదాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ మొగుళ్ళ పల్లి ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు బజ్జూరి వీరన్న మాట్లాడుతూ.. అమాయకులపై దాడి మానవత్వాన్ని మంటగలిపిందని, శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్రవాదులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో



ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెజగం నాగరాజు ఉపాధ్యక్షుడు బజ్జూరి వీరన్న శ్రీనివాస్ శివ శంకర్ బజ్జూరి శ్రీరామ్ బజ్జూరి వేణు పాల్గొన్నారు.

అక్షర దర్బార్ Voice of the people
www.aksharadarbar.com
మంగళ వారం
29.04.2025
03

# అంగట్లో ఇందిరమ్మ ఇండ్లు..!

- లిస్టుల పేరుతో అమాయక ప్రజలకు టోకరా
- మేం చెప్పిందే వేదమంటూ కొందరు లీడర్ల ప్రగల్భాలు
- వివాదాస్పదమవుతున్న ఇందిరమ్మ కమిటీ సభ్యుల తీరు
- నిరాశ నిస్పృహలో అసలైన లబ్ధిదారులు
- అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందేనా..?

అక్షర దర్బార్,కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ మండలాలైన మహదేవపూర్, కాటారం, పలిమెల, మల్హర్, మహాముత్తారంలో అంగట్లో ఇందిరమ్మ ఇళ్లు అమ్మకానికి లభిస్తున్నట్లుగా కొందరు నాయకులు వ్యవహరిస్తున్న తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారుతున్నది.రాష్ట్ర ప్రభుత్వం నీడగూడు లేని అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టగా ఇదివరకే దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల లిస్ట్ ఫస్ట్ కాపీ వచ్చిన విషయం విధితమే.అయితే దీన్నే అదునుగా చేసుకున్న సొంత పార్టీకి చెందిన కొందరు చోటా మోటా లీడర్లు ప్రభుత్వ ఆశయాన్ని నీరు గార్చే విధంగా ప్రవర్తిస్తున్న తీరు చర్చనీయాంశమవుతున్నది.ఎవరికి వారే మేం చెప్పిందే వేదమని తాము సూచించిన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తారని సదరు లీడర్లు ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుతున్నట్లుగా సమాచారం.లీడర్లకు అన్ని సపర్యలు చేస్తూ అనుచరులుగా ఉంటున్న వ్యక్తులకే ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే యోచనలో ఉన్నట్లుగా జోరుగా చర్చ జరుగుతుంది.ముఖ్యంగా మహదేవపూర్ మండలకేంద్రంలో అయితే సీనియర్ లీడర్ అని చెప్పుకునే ఓ వ్యక్తి తన అనుచరులను ఇంటికి పిలుపించుకుని తనకు ఇష్టమొచ్చిన విధంగా లిస్టున్ని తయారు చేసి




ట్లుగా తెలుస్తోంది.ఆ లిస్ట్ ఎంతలా ఉందంటే తనకు నమస్తే పెట్టని వారి పేరు సైతం ఇందులో ఉండకుండా సదరు లీడర్ తన స్టైల్ లో లిస్టున్ని రూపొందించుకున్నట్లుగా పలువురు చర్చించుకుంటున్నారు.ఈ క్రమంలో సదరు సీనియర్ లీడర్ ఇది వరకే తన అనుచరుల పేరుతో ఓ లిస్ట్ ను తయారుచేసి సంబంధిత అధికారులకు అందజేయగా మీ పేర్లే ఫైనల్ మీరు నిశ్చింతగా ఉండండంటూ తన అనుచరులకు అభయహస్తాన్ని ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతుంది.

## రూ.50 వేలిస్తే ఇల్లు ఇప్పిస్తం..?

సొంతింటి కలను నిజం చేసుకోవాలని గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్న నిరుపేద లబ్దిదారులు కాస్తా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల తీరుతో గందరగోళంలో పడుతున్నారు.ఓవైపు కమిటీ సభ్యుల ఎన్నిక ఏకపక్షంగా జరిగిందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న తరుణంలో వారు వ్యవహరిస్తున్న తీరు ఇందిరమ్మ ఇళ్ల పథక ప్రతిష్టను దిగజార్చేలా ఉందంటూ సొంత పార్టీ నేతలే విమర్శిస్తున్నారు.కుటుంబసభ్యులకు , పార్టీ కార్యకర్తలకు,అనుచరులకు ఇవ్వాలంటూ ఆయా మండలాల చోటా మెటా టీడర్లు , సదరు కమిటీ సభ్యులు ఓ లిస్టున్ని తయారు చేసి పంపిస్తున్నట్లుగా చర్చ జరుగుతుండగా కొందరైతే ఒక్కడుగు ముందుకువేసి డబ్బులిస్తేనే ఇందిరమ్మ ఇళ్లు ఖాయమని చెబుతున్నట్లుగా తెలుస్తోంది. లిస్టో పేరు రాకపోయిన సరే రూ.50 వేలు సమర్పిస్తే ఎలాగైన ఇళ్లు ఇప్పిస్తామంటూ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కొత్త దందాకు తెరలేపినట్లుగా గుసగసలు వినిపిస్తున్నాయి.దీంతో పైరవీలు చేయలేక ఇందిరమ్మ ఇళ్ల కోసం నిరీక్షిస్తున్న అసలైన లబ్దిదారులు నిరాశ నిస్పృహలో మిన్నకుండి పోతున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందేనా..?

మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుత మంత్రివర్గంలో ఐటీ మినిస్టర్ గా కొనసాగుతున్న దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు రాష్ట్ర రాజకీయాల్లో సౌమ్యు డనే మంచి పేరు ఉంది.తన సొంత నియోజకవర్గానికి అధికంగా ఇళ్లు కేటాయించేలా శ్రీధర్బాబు కృషి చేయగా అందుకు తగ్గట్లుగా అసలైన లబ్దిదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దందా చేస్తే సహించేది లేదని అసలైన లబ్దిదారులకే ఇళ్లు కేటాయించేలా కృషి చేయాలని సొంత క్యాడర్ లీడర్లకు ఐటీ మినిష్టర్ క్లాస్ పీకినట్లు సమాచారం. దీంతో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కొందరు వ్యక్తులు వ్యవహరిస్తున్న దందాకు ఫుల్స్టాప్ పడే అవకాశాలు లేకపోలేదు. కాగా మంథని నియోజకవర్గంలో అసలైన లబ్దిదారులకే ఇందిరమ్మ ఇళ్లు అందుతాయనే ఆశాభావంతో ప్రతి ఒక్క లబ్దిదారుడు ఎదురుచూస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

## చంద్రుగొండలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

అక్షర దర్బార్, నెక్కొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని చంద్రుగొండ గ్రామంలో ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్ ను నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ దళారుల చేతిలో నష్టపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బక్కి అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిళ్ల మల్లారెడ్డి, వీవో అధ్యక్షురాలు రాళ్ల బండి వాణి కార్యదర్శి సింగిరెడ్డి కోమల, వ్యవసాయ శాఖ అధికారి నవీన్, మండల సమైక్య సిసి శారద, బోనగిరి రాధిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ్ర కట్టమల్లు, తమిశెట్టి సాంబయ్య,మంకాల మధుకర్, అనుముల సోమిరెడ్డి,దాసరి సంపత్, మామిళ్ల మల్లారెడ్డి, పోకల ముత్తయ్య, సంగని మధుకర్,బాకీ మహేష్ సంగని, ప్రకాష్ మంచాల యోగేశ్వర్ మాంకాల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అక్షర దర్బార్, చిట్యాల/శాయంపేట : చిట్యాల మండలంలోని నైన్ పాక, జడల్ పేట, ఒడితల, ధూత్పల్లి, శాయంపేట మండలంలోని మాందారిపేట గ్రామంలో ధా న్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

# లేబర్ కోడ్ రద్దయ్యేలా పోరాడాలి

- భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్
- రేకంపల్లిలో మేడే పోస్టర్స్ ఆవిష్కరణ

అక్షర దర్బార్,దుగ్గొండి; మే డే స్పూర్తితో బీజేపీ తీసుకస్తున్న నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై కార్మిక వర్గం పోరాడాలని భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకటి రాజేందర్ కోరారు. మంగళవారం దుగ్గొండి మండలం రేకంపల్లిలో మేడే పోస్టర్స్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చినటువంటి ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వం గత 139 సంవత్స




రాల క్రితం 8 గంటల పని కోసం అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆనాటి నుండి కార్మిక వర్గం తమ తమ ఫ్యాక్టరీలలో 8 గంటలు పనిచేస్తున్నారని కానీ మనదేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం 12 గంటల పని దినాలను 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడలుగా మార్చడం వలన సంఘటిత అసంఘటిత కార్మికులు 12 గంటల పాటు పనిచేయాల్సి వస్తుందని తెలిపారు. 139వ మే డే స్పూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలని సూచించారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జక్కుల తిరుపతి,హమాలి యూనియన్ అధ్యక్షులు గట్టి కొప్పుల ఐలయ్య ఉపాధ్యక్షులు బొమ్మడపైన రాజేందర్ కోశాధికారి కానుగుల కోటి మాదారపు సాంబయ్య బొమ్మెర బోయిన నరసింహ స్వామి పింగిలి రవీందర్ పిడుగు రాజు పొన్నం ప్రేమ్ సాగర్ నీరటి రమేష్ గొల్లన అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

- ఆదివాసీల హక్కులను కాలరాయొద్దు
- ఆ జాతి బిడ్డగా వారికి అండగా నిలుస్తా..
- శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలి
- మంత్రి సీతక్క హాట్ కామెంట్స్



అక్షరదర్బార్, హైదరాబాద్ : మావోయిస్టులను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్లో మంత్రి సీతక్కతో భారత్ బచావో సంస్థ ప్రతినిధులు గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎమ్ ఎఫ్ గోపీనాథ్, జంజర్ల రమేష్ బాబు తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసేలా తనవంతు ప్రయత్నం చేయాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన సీతక్క.. చర్చల ద్వారా సమస్య పరిష్కారం అయ్యేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసీ బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయొద్దని, ఆ జాతి బిడ్డగా వారికి అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు.

## భూసమస్యల పరిష్కారానికే
# భూభారతి చట్టం..

**హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య**

అక్షర దర్బార్, పరకాల : భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లిలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువ



చ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పులను సవరించుకునేందుకు భూభారతి చట్టం ద్వారా అవకాశం ఉందన్నారు. తప్పుగా ఏవైనా పాస్ బుక్కులు ఇచ్చినట్లయితే వాటిని క్యాన్సిల్ చేసే అవకాశం ఉందన్నారు. 90% భూ సమస్యలు జిల్లాలోనే పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టం కల్పించిందన్నారు. 15 రోజుల్లో భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. భూభారతి చట్టంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన నడికూడ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవి, హరీష్, ఊమికకు కలెక్టర్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ నారాయణ, నడికూడ తహసీల్దార్ నాగరాజు, ప్రజలు పాల్గొన్నారు.



# బదిలీల టెన్షన్!

- కేటీపీపీలోని 30 మంది పీఏలు, జేపీఏలు బదిలీ
- యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బదిలీ చేస్తూ ఈనెల 11న ఉత్తర్వులు
- ట్రాన్స్ ఫర్ పై వెళ్లేందుకు పలువురు పీఏలు, జేపీఏల నిరాసక్తత
- ఇక్కడే విధుల్లో కొనసాగేందుకు ఆసక్తి
- చర్చనీయమైన బదిలీల అంశం

అక్షరదర్బార్, వరంగల్: భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు (కేటీపీపీ) నుంచి యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బదిలీ అయిన ప్లాంట్ అటెండెంట్ (పీఏ)లు, జూనియర్ ప్లాంట్ అటెండెంట్ (జేపీఏ)లు ఇక్కడే కొనసాగుతూ ఉండటం స్థానికంగా చర్చనీయమైంది. బదిలీ ఉత్తర్వులు వెలువడి 20 రోజులు కావస్తున్న 30 మంది పిఏలు జేపీలు రిలీవ్ కాకపోవడం చర్చకు దారి తీసింది. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థ (జెన్ కో) యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ కేంద్రం నిర్వహణ కోసం జెన్ కో సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గల తమ విద్యుత్ కేంద్రాల నుంచి ఇంజనీర్లు, ఇతర సిబ్బందిని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బదిలీ చేస్తుంది. ఇందులో భాగంగా చెల్పూర్ వద్ద పనిచేస్తున్న జెన్ కోకు చెందిన కేటీపీపీలోని 30 మంది పీఏలు, జేపీఏలను యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బదిలీ చేస్తూ ఈనెల 11న ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ 30 మందిలో పీఏలు 20, జేపీఏలు 10 మంది ఉన్నారు.

**- నిరాసక్తత**

అయితే బదిలీ అయిన ఈ 30 మంది పీఏలు, జేపీఏల్లో పలువురు యాదాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బదిలీపై వెళ్లేందుకు నిరాసక్తత కనబరుస్తున్నట్లు తెలిసింది. పీఏలు, జేపీఏలుగా ఇక్కడే విధుల్లో కొనసాగేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బదిలీ ఉత్తర్వుల రద్దు, నిలిపివేతకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. దీంతో ట్రాన్స్ ఫర్ అయిన 30 మంది పీఏలు, జేపీఏలు బదిలీపై వెళ్లిపోతారా? ఇక్కడే కొనసాగుతారా? అనేది ఆసక్తికర చర్చ జరుగుతుంది. బదిలీ జాబితాలో ఉన్న పీఏలు, జేపీఏల్లోనూ ట్రాన్స్ ఫర్ టెన్షన్ నెలకొన్నట్లు సమాచారం.

## విశ్రాంత జీవితాన్ని
# ప్రశాంతంగా గడపాలి

**భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**

అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైమ్: పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. టేకుమట్ల పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ మంగళవారం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ పింగళి అమరేందర్ రెడ్డిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, ఎన్నో సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం గొప్ప విషయమని కొనియాడారు. రిటైర్డ్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్, అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఏఎస్సై అమరేందర్ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

## కాంగ్రెస్ నడికూడ
# మండల అధ్యక్షుడిపై దాడి

**దాడికి పాల్పడిన సొంతపార్టీ నాయకులు**

**పోలీసులకు ఫిర్యాదు, కేసు నమోదు**



అక్షర దర్బార్, పరకాల : నడికూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పై సోమవారం సొంతపార్టీ నాయకులు దాడికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నడికూడ మండల కేంద్రంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ సమావేశానికి హాజరై తిరిగి స్వగ్రామం వెళ్తుండగా నర్సక్కపల్లి బస్ స్టాప్ సమీపంలో నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాగూర్ల శ్రీనివాస్, నాగూర్ల నగేష్, నాగూర్ల వెంకటేష్, లోనే వెంకటేష్ తదితరులు వెంకటేష్ ను అడ్డగించి అతడిపై దాడికి పాల్పడ్డారు. ఈ మేరకు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుర్ర దేవేందర్ భార్య నర్సక్కపల్లి మాజీ ఎంపీటీసీ బుర్ర దీప పరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కాగా, నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పై దాడికి పాల్పగిన వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని డిమాండ్ చేశారు.

## అదృశ్యమైన వ్యక్తి
# విగత జీవిగా..

**- యువకుడి మృతదేహం లభ్యం**

అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: ఇంట్లో నుంచి అదృశ్యమైన యువకుడు విగత జీవిగా దర్శనమిచ్చిన ఘటన మండలంలో మంగళవారం చోటు



చేసుకుంది. ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని జక్కుల వారి వీధికి చెందిన వాసం రవి కిరణ్ కుమార్ (40) మిషన్ భగీరథ పంపు వాల్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ ఉండేవాడు. ఈనెల 24న మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి విధుల నిమిత్తమై బయటకు వెళ్లి విఆర్ కె పురం గ్రామ శివారులోని పాలెం ప్రాజెక్ట్ కాలువ సమీపంలో నిర్మానుష్య ప్రదేశంలో విగత జీవిగా లభ్యమైనట్లు, ఎవరూ చూడకపోవడంతో యువకుడు చనిపోయినట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారించారు. మృతుడి తల్లి వాసం శాలమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా మృతుడు మానసిక స్థితి బాగోలేనందున తప్పిపోయినట్లు ఎస్సై తెలిపారు.

# రేపు టెన్త్ రిజల్ట్స్

- మధ్యాహ్నం 1గంటకు విడుదల
- ఈసారి మార్కులతోపాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్..



ఆసక్తిగా ఎదురుచూస్తున్న 5 లక్షల మంది విద్యార్థులు

అక్షరదర్బార్, హైదరాబాద్ : టెన్త్ రిజల్ట్స్‌కు ముహూర్తం ఖరారైంది. పదో తరగతి ఫలితాలు రేపు విడుదల కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు రవీంద్ర భారతిలో విడుదల చేయనున్నారు. ఈమేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. పదో తరగతి ఫలితాలను ntnews.com వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు.

# వడదెబ్బతో కాంగ్రెస్ కార్యకర్త మృతి



పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరు మండలంలోని గోపాలగిరి గ్రామంలో వడదెబ్బతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త యనమల సాలయ్యా మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామస్థులు, తదితరులు, ఉన్నారు.





# రైతు నేస్తం భూభారతి

- కొత్త చట్టం రైతులకు శ్రీరామరక్ష
- దేశంలోని 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వరంగల్‌లో అవగాహన సదస్సు

అక్షరదర్బార్, వరంగల్: భూభారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు భూభారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూభారతి - 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నాని గార్డెన్స్ లో అవగాహన సదస్సు నిర్వహించగా మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రంలో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. ప్రతి భూసమస్య కోర్టు ద్వారా పరిష్కరించుకోవడం నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండంచల వ్యవస్థను తీసుకువచ్చి అండగా నిలిచిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే పాల్గొన్నారు.



# యజమాని పేరుతో బురిడీ

- గుమస్తాను నమ్మించి కోట్లు కొట్టేసిన సైబర్ నేరస్తుడు
- అరెస్ట్ చేసిన వరంగల్ సైబర్ సెక్యూరిటీ పోలీసులు

అక్షరదర్బార్, వరంగల్ : యజమాని పేరుతో మేసేజ్ చేసి కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాడిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ సెక్యూరిటీ పోలీసులు నిన్న రాత్రి అరెస్టు చేశారు. నిందితుడి నుండి పోలీసులు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ డీఎస్పీ ఫణీందర్ వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన నిందితుడు ప్రదీప్ కుమార్ (39) హన్మకొండలోని ప్రముఖ హచరీస్ సంస్థలో పనిచేస్తున్న గుమాస్తాకు గత నెల 19వ తేదీన ఒక గుర్తు తెలియని ఫోన్ నంబర్ నుండి నేను మీ యజమానిని.. ఇది నా కొత్త ఫోన్ నంబర్.. ఈ నంబర్ సేవ్ చేసుకో.. వాట్సప్ మేసేజ్ పంపాడు. తన యజమాని నంబర్ అని భ్రమపడిన గుమాస్తా మేసేజ్ లోని నంబర్‌ను తన ఫోన్లో సేవ్ చేసుకున్నాడు. మరుసటి రోజు గుమాస్తా తాను సేవ్ చేసుకున్న నంబర్‌కు ఫోన్ చేయగా నేను మీటింగ్లో వున్నా.. తరువాత చేస్తా.. అని సైబర్ నేరగాడు సమాధానం ఇచ్చాడు. మరుసటి రోజు నిందితుడు ఫోన్ చేయడంతో తన యజమాని అనుకొని లిఫ్ట్ చేశాడు. బ్యాంక్ లావాదేవీల వివరాలను అడిగి తెలుసుకొని, ప్రస్తుతం వున్న బ్యాంక్ బ్యాలెన్స్ నుండి తను చెప్పిన ఆకౌంట్‌కు డబ్బు ట్రాన్స్ఫర్ చేయమనడంతో ఫోన్లో మాట్లాడేది తన యజమానిగా భావించిన సదరు గుమాస్త నిందితుడు చెప్పిన బ్యాంక్ అకౌంట్‌కు రెండు దఫాలుగా మొత్తం ఒక కోటి 68 లక్షల రూపాయలను బదిలీ చేశాడు. మరోమారు నిందితుడు ఫోన్ చేయడంతో నిందితుడి మాటతీరును గమనించి అనుమానంతో యజమానికి సంబంధించిన వ్యక్తిగత నంబర్‌కు ఫోన్ చేయడంతో అసలు విషయం బయటపడింది. కంగుతిన్న సంస్థ యజమాని, గుమాస్తా తాము సైబర్ నేరగాడి చేతి మోసపోయినట్లుగా గుర్తించి వెంటనే వరంగల్ పోలీ స్ కమిషనరేట్ సైబర్ విభాగంలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి సైబర్ క్రైమ్ పోలీసులు సైబర్ నేరగాడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



# అంగన్ వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

అక్షరదర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు పెద్దకుంటపల్లి అంగన్ వాడీ సెంటర్ లో టీచర్ పాలిక అపర్ణ ఆధ్వర్యంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ అరుణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. 3 నుండి 5 ఏళ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని, అంగన్వాడీ కేంద్రంలో నిర్బంధ విద్య కాకుండా స్వేచ్ఛా విధానంలో ఆటపాటలతో విద్యాభ్యాసం ఉంటుందని అన్నారు. పిల్లల శారీరక అభివృద్ధి, మానసిక అభివృద్ధి, భాషాభివృద్ధి, సృజనాత్మకత, సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధి అంగన్వాడి కేంద్రంలోనే జరుగుతాయన్నారు. పిల్లలపైన నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రతి 3 నెలలకు ఒకసారి పిల్లలకు అసెస్మెంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి నెల 4వ శనివారం అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు ప్రత్యక్ష అనుభవాల ద్వారా విద్య నేర్చుకుంటారన్నారు. అనంతరం పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణీలు, చిన్నపిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ రజిత, ఏఎన్ఎం, ఆయాలు, గర్భిణీలు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# దేవదాస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు


- వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటా..
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల మండలం అందుకు తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బోయిని దేవదాస్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం అందుకుతండా గ్రామంలో దేవదాస్ అంత్యక్రియలు క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో జరుగగా అంత్యక్రియలో స్థానిక ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవదాస్ పార్థివ దేహం వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేవదాస్ శవపేటికను ఎమ్మెల్యే కొద్దిసేపు మోసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన దేవదాస్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. దేవదాస్ ఇద్దరు పిల్లలను రెసిడెన్షియల్ స్కూల్ లో చేర్పించి, వారి ఉన్నత విద్య చదువులకు పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

# ఆధారాలతో రండీ..

- తహసీల్దార్ లక్ష్మీరాజయ్య



అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులు కంపెనీల వద్ద నుంచి తీసుకున్న పెట్టుబడి సహాయ ఆధారాలు తీసుకొని మండలంలోని పాత్రాపురం గ్రామంలో రేపు బుధవారం ఉదయం 10:30 గంటలకు రావాలని స్థానిక తహసీల్దార్ పి.లక్ష్మీరాజయ్య, మండల వ్యవసాయశాఖ అధికారి నవీన్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915